క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక


పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : మోత్కూరు పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కళ్యాణ్‌చక్రవర్తికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారిని కలిసిన మున్సిపల్ కమిషనర్


ప్రత్యేకాధికారి గంగాధర్‌కు మొక్క ఇస్తున్న మోత్కూరు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

మోత్కూరు : మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా నియమితులైన అదనపు కలెక్టర్ గంగాధర్‌ను సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ఆదివారం ముగియడంతో ప్రత్యేకాధికారిగా సోమవారం అడిషనల్ కలెక్టర్ గంగాధర్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోచంపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్ ఆయనను కలిసి శాలువా కప్పి సన్మానించారు.

ఘనంగా ఎలక్ట్రీషియన్ డే


బైకు ర్యాలీ నిర్వహిస్తున్న ప్రైవేటు ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ నాయకులు

భువనగిరి : పట్టణంలో ప్రైవేటు ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా ఎలక్ట్రీషియన్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా థామస్ అల్వా ఎడిసన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారు శివశంకర్, గౌరవ అధ్యక్షుడు తాడూరి మల్లేష్, అధ్యక్షుడు కారుపోతుల కొండల్, ప్రధాన కార్యదరిశ కడవ నర్సింగరావు, కోశాధికారులు దేవేందర్, దేశ్‌నాయక్, పాండు, కిషోర్, సుధాకర్, వహీద్, మహేష్ పాల్గొన్నారు.


మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం

చౌటుప్పల్ : పట్టణంలోని బంగారిగడ్డ కాలనీలో రాయల్ యూత్ ఆధ్వరంలో సోమవారం మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ కౌన్సిరల్ ఎండీ.బాబాషరీఫ్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అబ్దుల్లా, యూనిస్, చోటీబాయ్, గోరేబాయ్, ఎండి.ఎజాస్‌పాష, కరీం, ఫర్హాన్, అలీం, కమ్రుద్దీన్, ఇస్మాయిల్, లతీఫ్, దస్తగిరి, శ్రీను, స్వామి, జానీ, జమీల్, పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయుడికి..
రాజాపేట : మండలంలోని సింగారం ఉన్నత పాఠశాలను తన సొంత డబ్బులతో అభివృద్ధి చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు లెక్కల రవీందర్‌రెడ్డిని సోమవారం పలువురు బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్ణాకర్, దొంతి బాబు, జోగు అఖిల్, దొంతి రాజు, అరవింద్, భరత్‌కుమార్, ప్రధానోపాధ్యాయురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ విజయ్ భార్గవ్‌కు..
భువనగిరి : వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డు అందుకున్న భువనగిరి పట్టణానికి చెందిన డాక్టర్ విజయ్ భార్గవ్‌ను సోమవారం మాజీ కౌన్సిలర్ ఈరపాక నర్సింహ సన్మానించారు. కార్యక్రమంలో చల్లగురుగుల రఘుబాబు, చిన్న, ప్రకాష్, నాగరాజు, నరేష్, సందీప్, మసూద్ ఉన్నారు.

విద్యార్థులకు షూ పంపిణీ


విద్యార్థులకు షూ అందజేస్తున్న సంతోష్

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం ఆర్యవైశ్య సంఘం వలిగొండ పట్టణ అధ్యక్షుడు దోగిపర్తి సంతోష్ సౌజన్యంతో షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ చానగొండ గోవిందమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు మామిడి కవిత,మునగపాటి కవిత, శ్రీనివాస్, సంతోష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

మోత్కూరు : అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త కూరెళ్ల ఉప్పలయ్యను సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ పరామర్శించారు. అనంతరం రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయనవెంట అవిశెట్టి అవిలుమల్లు, మెంట నగేష్, సురేష్ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులకు మోక్షం

- వెల్లంకి-గుండ్రాంపల్లి రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు
- రూ.2.20కోట్లతో చేపట్టనున్న పనులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

రామన్నపేట : రామన్నపేట మండలంలోని వెల్లంకి-సుంకెనపల్లి, సుంకెనపల్లి నుంచి చిట్యాల మండలం గుండ్రాంపల్లి వరకు గల బీటీరోడ్డు మరమ్మతులకు ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. ఎంఆర్‌ఆర్ నిధుల నుంచి వెల్లంకి-గుండ్రాంపల్లి గ్రామాల మధ్య రోడ్డు మరమ్మతుల కు ప్రభుత్వం రూ 2.20 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రతిపాదనల మేరకు వెల్లంకి నుంచి సుంకెనపల్లి వరకు 4కి.మీ మేర మరమ్మతులకు రూ. 1.20 కోట్లు, సుంకెనపల్లి నుంచి గుండ్రాపల్లి వరకు 4కి.మీ మరమ్మతులకు రూ.కోటి చొప్పున మంజూరయ్యాయి. త్వరలో టెండర్లు పిలిచి టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే రోడ్డు మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు పీఆర్‌ఏఈ .బి.గాలయ్య తెలిపారు.

ఆనవాళ్లు కోల్పోయిన బీటీరోడ్డు
చిట్యాల మండలం గుండ్రాంపల్లి నుంచి వలిగొండ మండలం గొల్నేపల్లి(నాగారం క్రాస్‌రోడ్డు) వరకు


రామన్నపేట మండలం వెల్లంకి-సుంకెనపల్లి గ్రామాల మధ్య దెబ్బతిన్న బీటీరోడ్డు

రామన్నపేట మండలం సుంకెనపల్లి, వెల్లంకి, సుద్దబావిగూడెం, గొల్నేపల్లి గ్రామాల మీదుగా 2003లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్‌యోజన పథకంలో బీటీరోడ్డును నిర్మించారు. రోడ్డు నిర్మాణం చేపట్టి దాదాపు ఏళ్ల గడుస్తుండడం... రోడ్డు నిర్మించినప్పటి నుంచి ఎలాంటి మరమ్మతులు చేయక పోవడంతో బీటీ రోడ్డు ఆనవాళ్లు కోల్పోయి కంకరరోడ్డును తలపిస్తోంది. దీంతో ఈ రోడ్డు మీద ప్రయాణించడానికి జనం నరకయాతన అనుభవిస్తున్నారు. మండలంలోని వెల్లంకి-సుంకెనపల్లి గ్రామాల మధ్య రోడ్డు పూర్తిగా దెబ్బతిని కంకర తేలింది. అడుగడుగున గుంతలు ఏర్పడి ఈ రోడ్డుపై ప్రయాణించడానికి ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వెల్లంకి-గొల్నేపల్లి గ్రామాల మధ్య ఇదే పరిస్థితి నెలకొంది. శంభునిచె రువుకట్టపై రోడ్డు కుంగి ప్రమాదకరంగా మారింది. వెల్లంకి మాధవరెడ్డి చౌరస్తావద్ద రోడ్డంతా గుంతలమయంగా మారింది. అయితే ఈ రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు మరమ్మతులు పూర్తయితే ఇన్నాళ్లు కంకర తేలని రోడ్డుపై ప్రయాణించలేక పడిన బాధలు తీరుతాయని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. త్వరగా టెండర్లు పిలిచి రోడ్డు మరమ్మతులు ప్రారంభించాలని కోరుతున్నారు.

సంతోషంగా ఉంది



గ్రామానికి వెళ్లే రోడ్డంతా దెబ్బ తినడంతో కొన్నేళ్లుగా ఇబ్బంది పడుతున్నాం. రాత్రి సమయంలో ఈ రోడ్డు ప్రయాణించాలంటేనే భయంగా ఉంటుంది. తాజాగా ప్రభుత్వం రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉంది. వీలయినంత త్వరగా పనులు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.
– కొరబోయిన నర్సింహ వెల్లంకి

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఆలేరురూరల్ : ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షుడు ఎం.ఎ ఎజాజ్, వెంకటేశ్వర్లు, నీలం పద్మ, వెంకటేష్, తుంగ కుమార్, విద్యాసాగర్, పిక్క శ్రీనివాస్, బుగ్గ నవీన్ తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న విప్ బీర్ల అయిలయ్య

గ్రామాలకు ఆర్టీసీ బస్సు నడపాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : సికింద్రాబాద్ నుంచి వయా బీబీనగర్, భట్టుగూడెం, పెద్దరావుపల్లి, ఇంద్రియాల, శివారెడ్డిగూడెం మీదుగా పోచంపల్లి వరకు బస్సు నడిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని పెద్దరావులపల్లి, శివారెడ్డిగూడెం గ్రామస్తులు ఉప్పల్ డిపో అసిస్టెంట్ మేనేజర్ రోహిణిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ రూట్‌లో సరైన బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ఉద్యోగస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఆమె త్వరలోనే ఆర్టీసీ అధికారులను పంపించి క్షేత్రస్థాయి పరిశీలన చేసి బస్సు సర్వీస్‌ను నడిపించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేకల చొక్కారెడ్డి, ఏనుగు సంజీవరెడ్డి, గుర్రాల శ్రీకాంత్, పంతంగి వినయ్‌చారి, శ్రీనాథ్, కొంతం శంకర్, మట్ట శంకర్, గంగాధర్, ఆకుల అనిల్‌కుమార్, మేకల రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న పెద్దరావుపల్లి, శివారెడ్డిగూడెం గ్రామస్తులు

మోత్కూరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : మోత్కూరును అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ పాలక వర్గం వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన పాల్గొని మోత్కూరును అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం చేసేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుర్రం కవిత, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, గుర్రం లక్ష్మీనర్సింహ్మారెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, బయ్యని రాజు, మెంట నగేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మందుల సామేల్

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన

బీబీనగర్: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించ తలపెట్టిన వేల గొంతులు.. లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం డప్పుల ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రాం విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాటేపాక శంకర్, మీసాల గణేష్, నర్సింగ్‌రావు, సందిగారి బస్వయ్య, గొసుకొండ సంజీవరావు, ఓమారం శంకర్,బాలస్వామి, నరహరి, జంగయ్య , శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేల గొంతులు.. లక్ష దప్పుల ప్రదర్శన జయప్రదం చేయాలి
యాదగిరిగుట్ట: హైదరాబాద్‌లో వచ్చే నెల 7న నిర్వహించనున్న వెయ్యి గొంతులు.. లక్ష దప్పుల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి, యాదగిరిగుట్ట మండల ఇన్‌చార్జ్ గుర్రం మహేందర్ పిలుపునిచ్చారు. యాదగిరిగుట్ట పట్టణంలో సోమవారం మహా ప్రదర్శన విజయవంత చేయాలని కోరుతూ డప్పుల ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు , జిల్లా ఇన్‌చార్జ్ కూరేళ్ల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొట్ల శ్రీనివాస్, సంగి స్వామి, వడ్లకొండ శ్రీకాంత్, ఇటుకాల శ్రీను, దుబ్బాసి కుమారస్వామి, కలకుంట్ల రమేష్, దుబ్బాసి శ్రీను, ముడుగుల రాములు, మీసాల ఉప్పలయ్య, బొట్ల అనిల్, పల్లెపాటి నర్సింహ, మచ్చ రమేష్ పాల్గొన్నారు.


యాదగిరిగుట్ట : డప్పు ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు..వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ చేపట్టిన డప్పు కళాకారుల యాత్ర పట్టణ కేంద్రానికి చేరుకుంది. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల స్వామి, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, నాయకులు కాటేపాక శంకర్, మీసాల గణేష్, బోయ దేవేందర్, కొరగోని లింగస్వామి, సందెల శ్రీనివాస్, రవి, ఊదరి వెంకటేష్, బోయ మల్లేష్, రాము పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ఎగిరేది గులాబీ జెండానే

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట: వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో యాదగిరిగుట్ట మున్సిపాలిటీపై ఎగిరేది గులాబీ జెండానేనని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ పట్టణ కార్యాలయంలో సోమవారం బీఆర్‌ఎస్‌కు చెందిన తాజా మాజీ కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. సబ్బండ వర్గాల ప్రజలను రేవంత్‌రెడ్డి మోసం చేస్తూ, మభ్య పెడుతూ పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయంలో అన్ని వర్గాల ప్రజలక సమన్యాయం జరిగిందన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించన్నున రైతు మహా ధర్నా కార్యక్రమానికి రైతులంతా హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కాటంరాజు, మాజీ కౌన్సిలర్లు దండబోయిన అనిల్, బూడిద సురేందర్, ఆవుల మమత, మాజీ కో ఆప్షన్ సభ్యులు రిజ్వానా యాకూబ్, గోర్ల పద్మ, సయ్యద్ బాబా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు ఆరె శ్రీధర్‌గౌడ్, వాసం రమేష్, కొన్యాల నర్సింహరెడ్డి, గుండ్లపల్లి వంశీకృష్ణ, నజీర్, బండి వాసు, పాండవుల భాస్కర్ పాల్గొన్నారు.


తాజా మాజీ కౌన్సిలర్లను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కుల బహిష్కరణ చేసిన వారిపై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : కుల బహిష్కరణ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన రజక కులానికి చెందిన సిరికొండ వెంకటేష్, శివకుమార్, వెంకటేష్, శ్రీనివాస్ కుటుంబాల సభ్యులు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇస్త్రీ చేసుకునే వాళ్లందరూ సంఘానికి రూ. 50 వేలు చెల్లించి ఇస్త్రీ చేసుకోవాలనొ కుల పెద్దలు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఆ నిర్ణయాన్ని ఉల్లంఘించడంతో కుల బహిష్కరణ చేశారని తెలిపారు. అప్పటి నుంచి నిత్యం మా కుటుంబాలను వేధింపులకు గురిచేస్తున్నారని వాపోయారు. ఈ విషయాన్ని పోలీసులు అధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు ప్రాణా హాని ఉందని ఈ విషయంపై వెంటనే విచారణ జరిపి, చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.


కలెక్టరేట్‌లో బాధిత కుటుంబ సభ్యులు

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ :పట్టణ కేంద్రంలోని చిరువ్యాపారుల సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బోదుల యాదగిరి, ఉపాధ్యక్షుడిగా ఎండీ.చాంద్‌పాష, కార్యదర్శిగా వలిగొండ భిక్షం, ప్రధాన కార్యదర్శిగా బందారపు శివ, కోశాధికారిగా ముత్యాల గణేష్‌కుమార్, ప్రధాన కోశాధికారిగా పాలకూర వెంకటేశం, అడ్వైజర్‌గా నిమ్మల చరణ్, మహిళా అధ్యక్షురాలిగా భారతమ్మ, ఉపాధ్యక్షురాలిగా పారిజాత, రాములమ్మ, ఊషమ్మ, అండాలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచంద్రం, జిల్లా ప్రధానకార్యదర్శి శామకూర రాజయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం కమిటీ..
రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సదర్భంగా ఆ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మేడి కృష్ణ, అధ్యక్షుడిగా మేడి సాయిబాబా, ఉపాధ్యక్షుడిగా ఏర్పుల నవీన్, ప్రధాన కార్యదర్శిగా బోడ పరశురాములు, కోశాధికారిగా మేడి యాదయ్య, సంయుక్త కార్యదర్శిగా మేడి శివనారాయణ సలహాదారులుగా చింతల వెంకటేష్, ఏర్పుల కిరణ్, మేడి నర్సింహ, రత్నం నర్సింహ, మేడి రవీందర్, మేడి లింగస్వామి, మేడి నర్సింహ, మేడి సుమన్ ఎన్నికయ్యారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి

చౌటుప్పల్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, ఎడ్ల మహాలింగంలు సోమవారం ఆర్డీఓ వి.శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు స్కాలర్‌షిప్‌లు రాక ఇబ్బందులు పడుతున్నా రన్నా రు. వెంటనే స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని కోరారు.

బయ్యాని శేషయ్యకు నివాళి

మోత్కూరు : మోత్కూరు పట్టణానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు బయ్యని శేషయ్య వర్ధంతిని సోమవారం పట్టణంలోని కేఆర్ భవన్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శేషయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పులకరం మల్లేష్, సీనియర్ నాయకులు పాశికంటి లక్ష్మినర్సయ్య, తాడోజు లక్ష్మినర్సయ్య, జంగ నర్సయ్య, గౌలుసుల యాదగిరి, పెండెం వెంకటేశ్వర్లు, జిట్ట రాములు, ఉప్పలయ్య, పురుగుల రవి, గొడుగు శ్రీను, కడమంచి భాషా పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి


మోటకొండూర్ : వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

మోటకొండూర్: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఉమాశేఖర్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్, లోకేష్, భైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పట్ల రమేష్, శ్రావణ్ కుమార్, రాజశేఖర్‌రెడ్డి, భవాని, శ్యాంసుందర్, సుధారాణి, శ్రీలత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ఆలేరు రూరల్ : తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి
ఆలేరురూరల్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గడసంతల మధుసూదన్ అన్నారు. ఆలేరు పట్టణంలో సోమవారం తహసీల్దార్ అంజిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాదాని జోసెఫ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు బి.రాములు, వేణుగోపాల్, సత్యనారాయణరెడ్డి, నాగయ్య, శ్రీధర్, లక్ష్మన్ సైదులు, సంపత్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ అభివృద్ధే ధ్యేయం


పెట్రోల్ బంక్ ప్రారంభిస్తున్న చందుపట్ల పీఏసీఎస్ చైర్మన్ లక్ష్మీనర్సింహా రెడ్డి

భువనగిరి : పీఏసీఎస్ అభివృద్ధే ధ్యేయమని చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహా రెడ్డి అన్నారు. మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో రాయగిరి-మోత్కూర్ రోడ్డు మార్గంలో చీమలకొండూరు గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్ బంక్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పీఏసీఎస్ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి, మహేందర్, స్వామి,బాలమ్మ, వెంకటేశ్వర్లు, శంకరయ్య, వెంకట్‌రెడ్డి, లక్ష్మీ, సౌజన్య, మల్లారెడ్డి, సావిత్రమ్మ, పలువురు నాయకులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలి

వలిగొండ : అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని కేర్చుపల్లి మాజీ సర్పంచ్ మద్దెల మంజుల సోమవారం ఎంపీడీఓ జితేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జంగయ్య, కళ్లెం అశోక్ రెడ్డి, నర్సింహా చారి, కళ్లెం శ్రీకాంత్ రెడ్డి, గుండు రాజారెడ్డి, ధనమ్మ, చంద్రకళ, భాగ్య, అలివేలు, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం


ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బండసోమారం గ్రామస్తులు

భువనగిరి : మండలంలోని బండసోమారం గ్రామంలో నాలుగు సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ మంజూరు పత్రాలను అందజేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ సర్పంచ్ నానం పద్మకృష్ణ ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురుపంగ మాదవిఅయిలయ్య, నాయకులు నల్లమాస జంగయ్య, శివరాజు, దంతూరు శ్రీనివాస్, ఎర్రం కరుణాకర్, యాట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మదర్ డెయిరీ ఆస్తులను అమ్మేందుకు కుట్ర

మోత్కూరు : హెరిటేజ్‌ను కాపాడేందుకే మదర్ డెయిరీ ఆస్తులను అమ్మే కుట్ర జరుగుతుందని మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన మదర్ డెయిరీ ఆస్తులను అమ్మనివ్వమని అన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, కార్యదర్శి గజ్జి మల్లేష్, మార్కెట్ కమిటీ మాజీ కార్యదర్శి కె.యాకూబ్‌రెడ్డి, నాయకులు సోంమల్లు, మర్రి అనిల్, విద్యాసాగర్, రాజేష్, మెరుగు యాదగిరి, చేతరాశి వెంకన్న, నేర్లకంటి మత్స్యగిరి, దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కళా వేదిక ప్రారంభం

మోటకొండూర్: మండలంలోని చాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి, హైకోర్టు అడ్వకేట్ బేతి వెంకటేశ్వర్లు సహకారంతో నిర్మించిన కళావేదికను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మోర బాలగంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత బేతి వెంకటేశ్వర్లు, పైళ్ల యాదిరెడ్డి, పబ్బతి కృష్టారెడ్డి, సత్యనారాయణ, మల్ల సిద్దులు, అబ్రహం, వెంకన్న పాల్గొన్నారు.

జీవాల పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలి

రామన్నపేట : జీవాల పెంపకం దారులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జమల్లికార్జున గొర్రెల మేకల పెంపకందారుల సంఘం అధ్యక్షురాలు గోగు పద్మావెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జనంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పుర్రు నివారణ టీకాల మందుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రతి పెంపకం దారుడు జీవాలకు విధిగా పుర్రు నివారణ టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ భానుచందర్, పండుగ స్వామి, ఎర్రబోయిన కిష్టయ్య, ఆగు ఎల్లయ్య, ఆగు సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని సంగం గ్రామంలో లో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో సోమవారం పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స, కృత్రిమ గర్భదారణ, నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి అధికారి డాక్టర్ రాజశేఖర్, మండల పశువైద్యధికారి రామ్మోహన్ రెడ్డి, సిబ్బంది మహేష్, రేఖ, మల్లేశం, ఉపేందర్, వెంకటరమణ గోపాల మిత్రులు శ్రీశైలం, మల్లేశం, స్వామి పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయాలి

బొమ్మలరామారం : నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్‌నర్సింహ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, నూనవత్ అశోక్, జూపల్లి భరత్, శేఖర్ నాయక్, బండి మహేష్ గౌడ్,స్వామి, సుధాకర్ నాయక్, గనేష లాల్ సింగ్, సాగర్ నాయక్ పాల్గొన్నారు.

రాజాపేట : రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యనాయకులు సమావేశం నిర్వహించారు. ఎమావేశంలో మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, నాయకులు కాకల్ల ఉపేందర్, ఎర్రగోకుల జశ్వంత్, వీరేషం, ఉప్పలయ్య గౌడ్, సుదర్శన్, వెంకటేశం పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మండలంలోని రాగిబావి గ్రామానికి చెందిన ఎలుగ రాంరెడ్డికి మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహ రెడ్డి సోమవారం రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, మార్కెట్ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాంపాక నాగయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని దాచారం గ్రామానికి చెందిన కామిండ్ల ప్రమీల తన కూతురు స్వాతిని కూలీ పని చేస్తూ ఎంబీఏ చదివిస్తోంది. స్వాతిని చదివించేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకున్న ఎగమాటి రాంరెడ్డి సోమవారం రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు.

వలిగొండ : మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు గంగదారి సుధాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. సోమవారం మృతుడి కుటుంబాన్ని పలువురు బీజేపీ నాయకులు పరామర్శించారు. బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో రూ. 20 వేలు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏలే చంద్రశేఖర్ సౌజన్యంతో రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, బంధారపు లింగస్వామి,సిలోజు శ్రీరాములు, రాచకొండ కృష్ణ, మైసోళ్ల నర్సింహ, కందుల తనిషా ,వెలిమినేటి వెంకటేశం,రేగురి అమరేందర్, మందుల నాగరాజు, కీర్తి వెంకటేశం, రంజిత్ రెడ్డి, దంతురి అరుణ్, బుంగమట్ల మహేష్ ,ఎదురుగట్ల వెంకటేష్, మైసోళ్ల మత్స్యగిరి, బుంగమట్ల మహేష్ ,రేగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : ఆర్థికసాయం అందజేస్తున్న లక్ష్మీనర్సింహా రెడ్డి

అంబేద్కర్ చిత్రపటం లేకుండా జెండావిష్కరణ

– చర్య తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతి

మోత్కూరు : గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండావిష్కరణ వద్ద డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటం లేకుండా జాతీయ జెండా ఎగురవేసిన బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్యపై చర్య తీసుకోవాలని కోరుతూ సోమవారం మోత్కూరు తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో నాయకులు మేడి వినయ్, మెంట గణేష్, విఘ్నేష్, పాలడుగు సాయి, మణి, సాయి, చింటు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు